క్లుప్తంగా

నేడు డయల్ యువర్ డీఎం

తుని: ప్రయాణికుల సమస్యలు తెలుసుకునేందుకు మంగళవారం ఉదయం 11 నుంచి 12 గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహించనున్నట్టు స్థానిక ఆర్టీసీ డిపో మేనేజర్ కిరణ్‌కుమార్ సోమవారం తెలిపారు. తుని పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజలు తమ సమస్యలను 73827 81490 నంబర్‌కు ఫోన్ చేసి తెలిపాలని సూచించారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

తుని: స్థానిక పెన్షనర్స్ భవనంలో సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. పెన్షనర్ల సంఘం తుని యూనిట్ ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. కాకినాడ అంజు కంటి ఆసుపత్రి డాక్టర్లు 80 మంది పెన్షనర్లకు, వారి కుటుంబ సభ్యులకు కంటి పరీక్షలు చేశారు. వీరిలో 15 మందికి కళ్లద్దాలు, 10 మందికి ఆపరేషన్లు అవసరమన్నారు. ఈహెచ్ఎస్ స్కీములో పూర్తి ఉచితంగా శస్త్రచికిత్సలు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పెన్షనర్స్ సంఘ అధ్యక్షుడు మాధవరాజు, ఉపాధ్యక్షుడు ఆంజనేయప్రసాద్, కార్యదర్శి త్రిమూర్తులు, కోశాధికారి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ

ఏలేశ్వరం: పట్టణంలో సీతారాముల విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం సోమవారం వైభవంగా జరిగింది. స్థానిక షిర్డీ నగర్‌లోని గాంధీ విగ్రహం వద్ద పట్టణానికి చెందిన కోరాడ అప్పలస్వామి ఆధ్వర్యంలో కోరాడ శ్రీనివాసరావు, సుగణ దంపతులు సీతారాములలక్ష్మణ, ఆంజనేయస్వామి విగ్రహాలను ప్రతిష్ఠించారు. పురోహితుడు పొన్నూరు సత్యనారాయణాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివార్లను దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో సామంతుల రామన్న, సామంతుల సూర్యకుమార్, యిజనగిరి ప్రసాద్, పైల విజయ్ కుమార్, గూడవిల్లి అర్జునరావు, మలిరెడ్డి సముద్రయ్య, అడపా దుర్గారావు, ఉడతల రమణారావు, వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

రౌతులపూడి: ఉద్యాన పంటలు సాగు చేసిన రైతులు సస్య రక్షణ చర్యలు చేపట్టాలని ఉద్యాన అధికారి పి.అరుణ్‌కుమార్ సూచించారు. లచ్చిరెడ్డిపాలెంలో సాగు చేస్తున్న డ్రాగన్ ఫ్రూట్, వక్క, జీడిమామిడి తదితర తోటలను సోమవారం ఆయన పరిశీలించారు. రైతులకు పలు సూచనలు చేశారు. తీగజాతి కూరగాయల పంటలను ఆశించే బూడిద తెగులు నివారణకు కెరతాన్ 1 మిల్లీలీటర్‌ను లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలని సూచించారు.

కేంద్రం తీరుకు నిరసనగా ర్యాలీ

ఏలేశ్వరం: కేంద్ర ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతోందని సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ కేంద్ర కమిటీ సభ్యుడు బుగతా బంగారాావు విమర్శించారు. స్థానిక ఎన్ కన్వెన్షన్ హాలులో సోమవారం లిబరేషన్ జిల్లా కార్యదర్శి ఏగుపాటి అర్జునరావు అధ్యక్షతన నియోజకవర్గ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోదీ పాలన ఎమర్జెన్సీని తలపించేలా ఉందన్నారు. ప్రజాస్వామ్యానికి బీజేపీ ప్రభుత్వం తూట్లు పొడుస్తోందన్నారు. అనంతరం కేంద్రం తీరుకు నిరసనగా పట్టణంలో ర్యాలీ చేశారు. కార్యక్రమంలో పలువురు లిబరేషన్ శ్రేణులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పన

జగ్గంపేట: స్థానిక పెన్షనర్ల సంఘం భవనంలో సోమవారం పలు ప్రారంభోత్సవాలు జరిగాయి. మౌలిక వసతులు కల్పనలో భాగంగా కంప్యూటర్, ప్రింటర్, ల్యాప్‌టాప్, నూతనంగా నిర్మించిన ప్రహరీ, ఇతర పరికరాలను స్టేట్ బ్యాంక్ మేనేజర్ కల్యాణ శ్రీనివాస్, స్థానిక సీఐ బి.సూర్య అప్పారావు, ఉప ఖజానా సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు, జిల్లా ప్రభుత్వ పెన్షనర్ల సంఘం గౌరవ అధ్యక్షుడు ఎం.అప్పారావు, వైఎస్సార్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి ఒమ్మి రఘురాం ప్రారంభించారు.

బాల్య వివాహాల నివారణపై అవగాహన

శంఖవరం: బాల్య వివాహాలను అరికట్టాలని ఐసీడీఎస్ సీడీపీఓ పద్మావతి అన్నారు. మండపం గ్రామంలో మహిళలకు సోమవారం బాల్య వివాహాల నిరవాణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండకుండా బాలికలకు వివాహం చేయడం చట్టరీత్యా నేరమన్నారు. బాలికలకు చిన్నతనంలో వివాహం చేస్తే శిశు మరణాల రేటు, ప్రసూతి మరణాలు ఎక్కువగా ఉంటాయన్నారు. ప్రతిఒక్కరూ బాలికలను బాగా చదివించాలని సూచించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ అరుణశ్రీ, పంచాయతీ కార్యదర్శి కె.శ్రీనువాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్తిపాడు: బాల్య వివాహాలు లేని సమాజాన్ని నిర్మిద్దామని ప్రత్తిపాడు గ్రామ సర్పంచ్ గుడాల విజయలక్ష్మి అన్నారు. స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం బాల్య వివాహాలు లేని భారతదేశాన్ని నిర్మిద్దాం అన్న అంశంపై జరిగిన సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బాల్య వివాహాల నివారణపై అవగాహన కల్పించారు. అనంతరం పంచాయతీ కార్యాలయం నుంచి గాంధీ జంక్షన్ మీదుగా ఐసీడీఎస్, సీడీపీఓ కార్యాలయం వరకూ అవగాహన ర్యాలీ నిర్వహించారు.

ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే ధ్యేయం

- ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్రప్రసాద్
- పలు గ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు



చినశంకర్లపూడిలో వైద్య పరీక్షలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పర్వత ప్రసాద్



గుర్రంపాలెంలో ఆరోగ్య సురక్ష కిట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు

ప్రత్తిపాడు: రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రత్తిపాడు ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్రప్రసాద్ అన్నారు. మండలంలోని చినశంకర్లపూడిలో సోమవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంపూర్ణ ఆరోగ్యమే ధ్యేయంగా ముఖ్యమంత్రి పాలన సాగిస్తున్నారన్నారు. ప్రజల వద్దకే ప్రభుత్వ వైద్య సేవలు అందించి, ప్రజారోగ్యాన్ని పరిరక్షించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. శిబిరంలో ప్రజలకు అందుతున్న వైద్యసేవలను పరిశీలించారు. డాక్టర్లు సుమారు 350 మందికి వైద్య పరీక్షలు చేశారు. అనంతరం రోగులకు ఎమ్మెల్యే మందుల కిట్లను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ గోళ్ల కాంతి సుధాకర్, గ్రామ సర్పంచ్ ఏపూరి రామారావు, మండల జేసీఎస్ కన్వీనర్ రామిశెట్టి చినబాబు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పంచాది వీరబాబు, ఏఎంసీ వైస్ చైర్మన్ శేరు కృష్ణ, వైస్ ఎంపీపీ బంకు శ్రీను, ఎంపీటీసీ పిల్లా చిన్న, లంపకలోవ సొసైటీ చైర్మన్ గొంతిన సురేష్, తహసీల్దార్ పీవీవీ గోపాలకృష్ణ, రాచపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి ఆర్ఆర్ పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయం

జగ్గంపేట: ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అన్నారు. మండలంలోని గుర్రంపాలెంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. రోగులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని డాక్టర్లకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాలకు నిపుణులైన వైద్యులను రప్పించి ప్రజలకు అన్ని రకాల వైద్య పరీక్షలు చేయిస్తున్నట్లు తెలిపారు. అనంతరం రోగులకు ఆరోగ్య కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నేత జ్యోతుల రామస్వామి, కిర్లంపూడి ఎంపీపీ తోట రవి, జగ్గంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జనపరెడ్డి బాబు, వైఎస్సార్ సీపీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి ఒమ్మి రఘురాం, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నక్కా శ్రీను, గ్రామ సర్పంచ్ చీపురపల్లి లక్ష్మీరాఘవ, వైఎస్సార్ సీపీ నేతలు పడాల విష్ణు, జిల్లా వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ షేక్ బాజీ, ఎంపీడీఓ వసంతకుమార్, తహసీల్దార్ శ్రీదేవి పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో ఆరోగ్య రక్షణ

తుని రూరల్: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంతో రోగులకు ఆరోగ్య రక్షణ కలుగుతుందని ఎంపీపీ డాక్టర్ బొప్పన రాము అన్నారు. మండలంలోని తేటగుంట-2 (టి.వెంకటాపురం) సచివాలయం వద్ద సోమవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆత్మ చైర్మన్ చోడ్రాజు రాంబాబురాజు, సర్పంచ్ అత్తి నాగరాజుతో కలసి ఎంపీపీ ప్రారంభించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్స్‌ను పరిశీలించారు. రోగులకు మందుల కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చోడిశెట్టి సత్యనాగేశ్వరరావు, అన్నవరం దేవస్థానం ట్రస్ట్‌బోర్డు ధర్మకర్త పేరూరి బద్రి నారాయణ, పీఏసీఎస్ చైర్మన్ గుండుబిల్లి వెంకటరమణ, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు దుంగల నాగేశ్వరరావు, మాజీ అధ్యక్షుడు పోతల రమణ, ఉప సర్పంచ్ పోతుల పెదకాపు, ఎంపీడీఓ పి.రవి కుమార్ పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షలో మెరుగైన వైద్యం

కిర్లంపూడి: గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఏ అనారోగ్య సమస్యలు వచ్చినా పట్టణాలకు పరుగులు తీయాల్సిన అవసరం లేకుండా జగనన్న పాలనలో గ్రామాల్లోనే ఆధునిక వైద్య సేవలు అందుతున్నాయని ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అన్నారు. భూపాలపట్నం సచివాలయంలో సర్పంచ్ వీరంరెడ్డి కాశీబాబు అధ్యక్షతన సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు ప్రారంభించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోషకాహార స్టాల్‌ను సందర్శించి గర్భిణులు, బాలింతలకు పోషకాహార కిట్లు అందజేశారు. ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం రోగులకు మందుల కిట్లు అందజేశారు. పలువురు నాయకులు పాల్గొన్నారు.

సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యం

తొండంగి: ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తోందని వైస్ ఎంపీపీ నాగం గంగబాబు అన్నారు. గోపాలపట్నంలో సోమవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని సర్పంచ్ కటకం శివతో కలిసి ఆయన ప్రారంభించారు. వైద్య పరీక్షలు చేయించుకున్న రోగులకు జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లను అందజేశారు. అనంతరం గ్రామంలో రైతులకు జగనన్న శాశ్వత భూహక్కు పత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ జి.సుబ్రహ్మణ్యం, వైఎస్సార్ సీపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యుడు గాబు రాజు, పార్టీ నాయకులు దడాల విజయ్, సాపిశెట్టి చిన్న, పార్టీ మండల కన్వీనర్ బద్ది నూకరాజు, యూత్ కన్వీనర్ ఆరుమిల్లి ఏసుబాబు, మండల సమన్వయ కమిటీ సభ్యుడు బెక్కం చంద్రగిరి, సర్పంచ్ కటకం శివ, ఎంపీటీసీ గునిమానికల ఏసుబాబు, గ్రామ కన్వీనర్ యడ్ల వెంకటరమణ పాల్గొన్నారు.

శంఖవరం: మండలంలోని మండపంలో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. తొలుత వైద్య శిబిరాన్ని సర్పంచ్ కూనిశెట్టి మాణిక్యం ప్రారంభించారు. డాక్టర్లు గ్రామంలోని 500 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. కార్యక్రమంలో వైద్యులు శెట్టిబత్తుల రాజీవ్, సౌమ్యశ్రీ, పంచాయతీ కార్యదర్శి కె.శ్రీనువాస్, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

రౌతులపూడి: మండలంలోని ఎస్ఎస్‌పట్నంలో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్లు 360 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. వీరిలో ఐదుగురిని మెరుగైన వైద్యం కోసం కాకినాడ జీజీహెచ్‌కు తరలించారు. కంటి వెలుగులో భాగంగా 104 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 94 మందికి ఉచితంగా కళ్ల జోళ్లు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు సింగంపల్లి చిట్టిబాబు, ఎంపీటీసీ ఎం.వెంకట రమణమ్మ, వైద్యులు పావని, సరోజ, విశ్వనాథ్ పాల్గొన్నారు.

కోటనందూరు: పేదల ఆరోగ్యానికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేస్తున్నారని ఎంపీపీ లగుడు శ్రీనివాసు అన్నారు. మండలంలోని ఎస్సార్‌పేటలో సోమవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని సర్పంచులు రుత్తల రాజేశ్వరి, నల్లమిల్లి సూర్యకుమారితో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం రోగులకు మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు నల్లమిల్లి గోవిందు, రుత్తల జోగిరాజు, బొత్స సత్తిబాబు, కొరుప్రోలు కృష్ణ, ఎంపీడీఓ సుబ్రహ్మణ్యశర్మ తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆర్థికాభివృద్ధే లక్ష్యం

- ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్రప్రసాద్
- పెద్దిపాలెంలో గడప గడపకూ మన ప్రభుత్వం



పెద్దిపాలెంలో లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్రప్రసాద్

ప్రత్తిపాడు రూరల్: పేదలను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్రప్రసాద్ అన్నారు. మండలంలోని పెద్దిపాలెంలో సోమవారం ఆయన గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. వైస్ ఎంపీపీ లొండ రత్నకుమారి, దేవ లక్ష్మణ్, ఏనుగు జాన్, విత్తనాల నాగేశ్వరరావు తదితరులతో కలిసి ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నాలుగున్నరేళ్లలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు లబ్ధి చేకూర్చడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారన్నారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలకు తమ ప్రభుత్వంలో ఎంతో మేలు చేకూరిందన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ పీవీవీ గోపాలకృష్ణ, ఎంపీపీ గోళ్ల కాంతి సుధాకర్, పార్టీ జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ రామిశెట్టి చినబాబు, పార్టీ మండల కన్వీనర్ పంచాది వీరబాబు, వైస్ ఎంపీపీ ఏనుగు శ్రీను, ఏఎంసీ వైస్ చైర్మన్ శేరు కృష్ణ, మండల కోఆప్షన్ సభ్యుడు గంటా మహాలక్ష్మీరావు, సొసైటీ చైర్మన్ గొంతిన సురేష్, ఏపీఎం వెంకట్, ఏఓ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు రికార్డు పుస్తకాల పంపిణీ



ధర్మవరంలో ఆశా వర్కర్లకు రికారు పుస్తకాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పర్వత ప్రసాద్

ప్రత్తిపాడు రూరల్: ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్రప్రసాద్ అన్నారు. మండలంలోని ధర్మవరంలో సోమవారం ప్రత్తిపాడు గ్రామానికి చెందిన ఏడుగురు ఆశా వర్కర్లకు ఎమ్మెల్యే పర్వత ప్రసాద్ సొంత నిధులతో ముద్రించిన రికార్డు పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పర్వత ప్రసాద్ మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజకవర్గవ్యాప్తంగా ప్రత్తిపాడులో 67, శంఖవరంలో 40, రౌతులపూడిలో 38, ఏలేశ్వరంలో 60 మంది వెరసి మొత్తం 215 మంది ఆశా వర్కర్లు ఉన్నారన్నారు. వారందరికీ తన సొంత నిధులతో సమకూర్చిన యూనిఫాం, రికార్డు బుక్కులను అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ రామిశెట్టి చినబాబు, సామంతుల చిన్నారావు, రామకుర్తి సూరిబాబు, బుర్రా లచ్చబాబు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పంచాది వీరబాబు, ఎంపీపీ గోళ్ల కాంతి సుధాకర్, వైస్ ఎంపీపీ ఏనుగు శ్రీను, ఏఎంసీ వైస్ చైర్మన్ శేరు కృష్ణ, సొసైటీ చైర్మన్ గొంతిన సురేష్ పాల్గొన్నారు.

సమన్వయంతోనే మండలాభివృద్ధి సాధ్యం



మండల సమావేశంలో శాఖల వారీగా ప్రగతిని వివరిస్తున్న అధికారులు

తొండంగి: అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతోనే మండలాభివృద్ధి సాధ్యమని ఎంపీపీ దడాల సువర్ణలత అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన సోమవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మండలంలోని విద్య, వైద్యారోగ్య, ఐసీడీఎస్, రెవెన్యూ, వ్యవసాయ, విద్యుత్, మత్స్యశాఖ తదితర శాఖల వారీగా సంక్షేమ పథకాల అమలు, పురోగతి తదితర అంశాలపై సమీక్షించారు. శృంగవృక్షం పశువైద్యాధికారి నరసింహం గతకొన్ని విడతలుగా మండల పరిషత్ సమావేశానికి గైర్హాజరు కావడంపై ఎంపీటీసీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అతని నిర్లక్ష్యం కారణంగా పశువులకు వైద్య సేవలు అందడం లేదని ఆరోపించారు. దీనిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ పసపులేటి సతీష్‌కు ఎంపీపీ సూచించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నాగం గంగబాబు, వైస్ ఎంపీపీ-2 యాదాల రమణ, తహసీల్దార్ జి.సుబ్రహ్మణ్యం, ఎంపీడీఓ పసపులేటి సతీష్, తుని వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొయ్యా మురళి, ఈవోపీఆర్డీ ఎస్.సత్యప్రసాద్, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజల చెంతకే పాలన

- జాయింట్ కలెక్టర్ ఇలక్కియ
- జెడ్.రాగంపేటలో ప్రభుత్వ భవనాలు ప్రారంభం



జెడ్.రాగంపేటలో సచివాలయాన్ని ప్రారంభిస్తున్న జేసీ ఇలక్కియ, ఎమ్మెల్యే చంటిబాబు

గండేపల్లి: గ్రామాల్లోనే సచివాలయాలు, ఆర్బీకేలు, వెల్‌నెస్ సెంటర్లు తదితర కార్యాలయాలు ఏర్పాటు చేయడంతో ప్రజలకు పాలన మరింత చేరువ అయ్యిందని కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ ఇలక్కియ పేర్కొన్నారు. మండలంలోని జెడ్.రాగంపేటలో రూ. 20.80 లక్షలతో నిర్వహించిన వైఎస్సార్ హెల్త్ క్లినిక్, రూ.23.94 లక్షలతో నిర్వహించిన రైతు భరోసా కేంద్రం, రూ.43.60 లక్షలతో నిర్మించి సచివాలయ భవనాలను ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబుతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలు అన్నీ ఒకే చోట ఉండటం వల్ల ప్రజాధనం ఆదా అవ్వడంతో పాటు ప్రజలకు సమయం కలిసి వస్తుందన్నారు. ప్రజలు తమకు కావాల్సిన ప్రభుత్వ సౌకర్యాలను తక్షణమే పొందవచ్చన్నారు. ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. తొలుత జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని సందర్శించారు. గర్భిణులకు పౌష్టికాహార కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ చలగళ్ల దొరబాబు, వైఎస్సార్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఒమ్మి రఘురాం, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు వీరబాబు, వైస్ ఎంపీపీ కుంచె రాజా, గ్రామ సర్పంచ్ కందుల చిట్టిబాబు, ఎంపీడీఓ బీకేఎస్ఎస్‌వీ రామన్, తహసీల్దార్ కేవీవీ సత్యనారాయణ పాల్గొన్నారు.

రైతుల సంక్షేమం కోసమే ఆర్బీకేల ఏర్పాటు

జగ్గంపేట: రైతుల సంక్షేమం కోసమే ప్రభుత్వం ఆర్బీకేలను ఏర్పాటు చేసిందని ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అన్నారు. మండలంలోని గుర్రంపాలెంలో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని ఆయన సోమవారం ప్రారంభించారు. ఆర్బీకేల ద్వారా రైతులకు అందిస్తున్న సేవలను వివరించారు. అనంతరం బాల్య వివాహాల నివారణకు కృషి చేస్తామని ఐసీడీఎస్ అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో కిర్లంపూడి ఎంపీపీ తోట రవి, జగ్గంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జనపరెడ్డి బాబు, వైఎస్సార్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి ఒమ్మి రఘురాం, గ్రామ సర్పంచ్ చీపురుపల్లి లక్ష్మి, వైఎస్సార్ సీపీ నేతలు పడాల విష్ణు, షేక్ బాజీ పాల్గొన్నారు.

సచివాలయాలతో ప్రజలకు మెరుగైన సేవలు

కిర్లంపూడి: గ్రామ సచివాలయాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందుతున్నాయని ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అన్నారు. భూపాలపట్నంలో రూ.21.80 లక్షలతో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని ఎంపీపీ తోట రవి, జెడ్పీటీసీ సభ్యుడు తోట గాంధీతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థతో ప్రజల వద్దకే పాలన వచ్చిందన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తొలుత రాజుపాలెంలో కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జ్యోతుల రామస్వామి, వైఎస్సార్ సీపీ నాయకులు భూపాలపట్నం ప్రసాద్, అరబోలు వాసు, దోమాల గంగాధర్, జోకా శ్రీను, గణేశుల రాంబాబు, ఏడీ దైవకుమార్, ఏఓ జోకా అమృత, బొజ్జపు శ్రీను, గొంతున రాంబాబు, ఎం.బాబ్జీ, లంక చంటి, కాకర అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- మాజీ మంత్రి తోట నరసింహం



మామిడాడలో మాజీ మంత్రి తోటను గజమాలతో సత్కరించిన నేతలు

జగ్గంపేట: కులమతాలు, రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ నేత తోట నరసింహం అన్నారు. మండలంలోని మామిడాడలో శరకణం అచ్చిరాజు ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయానికి సమష్టిగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. అనంతరం వైఎస్సార్ సీపీ నేతలు ఆయనను గజమాలతో సత్కరించారు. కార్యక్రమంలో తోట రాంజీ, వైఎస్సార్ సీపీ ఉభయగోదావరి జిల్లాల ఎస్సీ సెల్ ఇంచార్జ్ గుల్ల ఏడుకొండలు, జిల్లా వక్ఫ్ బోర్డు మాజీ డైరెక్టర్ గఫూర్, వైఎస్సార్ సీపీ నేతలు తులా రాముడు, పలికిల గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

పొలాలకు సాగునీరు అందించాలి

జగ్గంపేట: వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో మండలంలోని పలు గ్రామాల్లో ఎండిపోతున్న పొలాలకు సాగునీరు అందించాలని జగ్గంపేట నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ దాట్ల కృష్ణ వర్మ కోరారు. మండలంలోని మల్లిసాలలో వరి పొలాలను సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుష్కర ఎత్తిపోతల పథకం పనిచేయకపోవడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. తక్షణమే ఎత్తిపోతల పథకాన్ని వినియోగంలోకి తేవాలని కోరారు. కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

కల్యాణగౌరీదేవిగా అమ్మవారు







రత్నగిరిపై కల్యాణగౌరీదేవి అలంకరణలో అనంతలక్ష్మీ సత్యవతీదేవి, వనదుర్గ, కనకదుర్గ అమ్మవార్లు

అన్నవరం: రత్నగిరిపై సత్యదేవుని సన్నిధిలో శరన్నవరాత్ర ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు సోమవారం దర్బారు మండపంలో సత్యదేవుని దేవేరి అనంత లక్ష్మీ సత్యవతీదేవి అమ్మవారిని కల్యాణ గౌరీదేవిగా అలంకరించి పూజించారు. అలాగే రత్నగిరిపై కనకదుర్గ, వనదుర్గ అమ్మవార్లు కల్యాణగౌరీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ముత్తంగి సేవలో భాగంగా సత్యదేవుని ఆలయానికి వచ్చిన విశాఖ శారదా పీఠాధిపతి శ్రీస్వరూపానందేంద్ర సరస్వతీ స్వామీజీ కల్యాణగౌరీ అలంకరణలో అమ్మవారికి పూజలు చేశారు. ప్రత్తిపాడు ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్రప్రసాద్, దేవస్థానం చైర్మన్ ఐవీ రోహిత్, ఈఓ చంద్రశేఖర్ అజాద్ పాల్గొన్నారు.

గాయత్రీదేవిగా దేవీచౌక్ కనకదుర్గమ్మ

గోకవరం: శరన్నవరాత్ర ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు సోమవారం గోకవరం దేవీచౌక్ కనకదుర్గమ్మ గాయత్రీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం నుంచి ఆలయ అర్చకులు వల్లూరి జగన్నాథశర్మ, శ్రీనివాస్‌శర్మ ఆధ్వర్యంలో పండితులు అమ్మవారికి ప్రత్యేక పూజలు, హోమాలు జరిపారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

నేడు అన్నపూర్ణాదేవి అలంకారం

శరన్నవరాత్ర ఉత్సవాల్లో భాగంగా మూడో రోజు మంగళవారం గోకవరం దేవీచౌక్‌లో కొలువైన కనకదుర్గమ్మ అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు.

గండేపల్లి: తాళ్లూరులో వేంచేసిన కనకదుర్గమ్మ సోమవారం గాయత్రి దేవిగా దర్శనమిచ్చారు.

బ్రహ్మచారిణిగా గోపాలపట్నం నేరేళ్లమ్మ

తొండంగి: శరన్నవరాత్ర ఉత్సవాల్లో భాగంగా గోపాలపట్నం నేరేళ్లమ్మ అమ్మవారు సోమవారం బ్రహ్మచారిణీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. తెల్లవారు జామున అమ్మవారికి ప్రత్యేక పూజలు, పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. మండలంలోని రావికంపాడు మహిషాసురమర్ధిని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



గాయత్రీదేవి అలంకారంలో గోకవరం దేవీచౌక్ కనకదుర్గమ్మ